క్లుప్తంగా

అవకాశాలను అందిపుచ్చుకొని ఎదగాలి



ఆర్డీవోను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

సుల్తానాబాద్‌రూరల్‌: విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నతంగా ఎదగాలని ఆర్డీవో గంగయ్య అన్నారు. సుల్తానాబాద్‌ మండలంలోని భూపతిపూర్‌ ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎంఎస్‌కే సొసైటీ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్‌, బ్యాగ్స్‌, ఆట వస్తువులు, షూస్‌, టీవీలు మంగళవారం ఆర్డీవో చేతుల మీదుగా అందించారు. ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు, నాణ్యమైన విద్య అందుతోందన్నారు. తహసీల్దార్‌ బషీరొద్దిన్‌, ఎంఈవో రాజయ్య, హెచ్‌ఎం కవిత, పుష్పలత పాల్గొన్నారు.

త్రీడీ ప్రింటింగ్ టెక్నాలజీపై అవగాహన

మంథనిరూరల్‌: మంథని మండలం ఎగ్లాస్‌పూర్‌ జెడ్పీహెచ్‌ఎస్‌ పాఠశాల విద్యార్థులకు డ్రీమ్‌ స్టార్ట్‌ రైజ్‌ సంస్థ ప్రతినిధులు త్రీడీ ప్రింటింగ్‌ టెక్నాలజీపై అవగాహన కల్పించారు. మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇండస్ట్రియల్‌ సెక్టార్‌ వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. పాఠశాల హెచ్‌ఎం జ్యోతి, డ్రీమ్‌ స్టార్ట్‌ రైజ్‌సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏఐఎస్‌ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

గోదావరిఖనిటౌన్‌: ఏఐఎస్‌ఎఫ్‌ ఆవిర్భావ దినోత్సవం స్థానిక మార్కండేయకాలనీలో మంగళవారం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం హాజరై శ్వేత అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. నాయకులు మొలుగూరి నితిలేష్‌, ఎల్కపల్లి సురేశ్‌, మాతంగి సాగర్‌, గొడిషెల ప్రణీత్‌, సాయి అనూప్‌, అభినయ్‌, రొతు విదిష పాల్గొన్నారు.

రామునికొండపై ప్రత్యేక పూజలు

రామగుండం: రామునిగుండాల కొండపై స్వయంభూగా వెలిసిన శ్రీధనుర్బా రామాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలిఠాకూర్‌ ప్రత్యేక పూజలు చేశారు.

గాయత్రీ కాలేజీలో ఫ్రెషర్స్‌డే



నృత్యం చేస్తున్న విద్యార్థులు

పెద్దపల్లిరూరల్‌: పట్టణంలోని గాయత్రీ జూనియర్‌ కాలేజీ విద్యార్థులు మంగళవారం ఫ్రెషర్స్‌డే వేడుక జరుపుకున్నారు. గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్‌ అల్లెంకి శ్రీనివాస్‌, విద్యానికేతన్‌ కరస్పాండెంట్‌ రజనీ జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థినులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించిన వారిని సత్కరించారు. ప్రిన్సిపాల్‌ కుమార్‌ ఉన్నారు.

స్థానిక ఎన్నికలకు సమాయత్తం కావాలి

ఓదెల: స్థానిక ఎన్నికలకు సమాయత్తం కావాలని బీజేపీ మండల అధ్యక్షుడు కారెంగల శ్రీనివాస్‌ సూచించారు. ఓదెలలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఎన్నికల ప్రచారం ప్రారంభించాలన్నారు. స్వాతంత్య్ర దినోత్సవంలో భాగంగా ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలన్నారు. బీజేపీ నాయకులు తీర్థాల కుమార్‌, చర్లపల్లి రాజుగౌడ్‌, మెరుగు సారంగం, రాంనేని రాజేంద్రప్రసాద్‌, చింతం సత్తయ్య, రాజు, శ్రీనివాస్‌రెడ్డి, సురేశ్‌ పాల్గొన్నారు.

జనగామలో తిరంగాయాత్ర

గోదావరిఖని: జనగామలో హర్‌ఘర్‌కా తిరంగా యాత్రను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నివారణ ప్రతీఒక్కరి బాధ్యత

రామగుండం: 'మత్తు వదలరా సోదరా.. వ్యసనాలకు లోనుకాకురా..' అనే నినాదంతో మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్‌ కళాశాలలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం ఎస్సై గుండేటి సంధ్యారాణి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నివారణలో ప్రతీ ఒక్కరి బాధ్యత, భాగస్వామ్యం ఉండాలని కోరారు. ఫీల్డ్‌ రెస్పాన్స్‌ ఆఫీసర్‌ బి.స్వర్ణలత, జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్‌ దయా అరుణ, ప్రిన్సిపాల్‌ చింతల మోహన్‌, డీ అడిక్షన్‌ ఇన్‌చార్జి కిరణ్‌, ఐసీపీఎస్‌ శ్రీనివాస్‌, సతీశ్‌ పాల్గొన్నారు.

ఇదేమి 'దారి'ద్య్రం

- ప్రమాదాలబారిన పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు



పాలకుర్తి మండల కేంద్రం ప్రధాన రహదారిపై నిలిచిన వర్షం నీరు

పాలకుర్తి: బసంత్‌నగర్‌ జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల నుంచి పాలకుర్తి మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. దశాబ్దాల క్రితం స్థానిక కేశోరాం సిమెంట్‌ కర్మాగారం ఆధ్వర్యంలో నిర్మించిన ఈ రహదారి ప్రస్తుతం గుంతల మయంగా తయారైంది. దీంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి కావడంతో నిత్యం ఈ రహదారి వాహనాల రాకపోకలతో బిజీగా ఉంటుంది. స్థానిక అల్ట్రాటెక్‌ సిమెంట్‌ కర్మాగారంలో పనిచేసే కార్మికులతో పాటు లక్ష్మీపురం, మారుతీనగర్‌, పాలకుర్తి, ఈసాలతక్కళ్లపల్లి, తదితర గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యం ఈరోడ్డు గుండానే వెళ్తుంటారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో రహదారి అంత చిత్తడిగా మారుతోంది. గుంతల్లో నీరు నిలిచి కానరాక ఆటోలు గుంతల్లో పడి మరమ్మతుకు గురవుతున్నాయని ఆటోవాలాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బైక్‌లు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. మరోవైపు రహదారిపై వీధీదీపాలు కూడా లేకపోవడంతో రాత్రివేళల్లో రహదారిపై ప్రయాణించాలంటే భయానక పరిస్థితులు నెలకొన్నాయి. మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి నిర్వహణపై పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వ్యవహరించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు, పాలకులు వెంటనే స్పందించి నూతన రోడ్డు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

బీసీలకు కాంగ్రెస్ సర్కార్ చేసిందేమీలేదు



మాట్లాడుతున్న దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్‌: బీసీలకు అండగా ఉంటామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్‌ పాలకులు వాళ్లకు చేసిందేమీ లేదని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లిలోని జిల్లా బీఆర్‌ఎస్‌ జిల్లా కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ ముఖ్యనాయకులు, కార్యకర్తలతో సమావేశమై పలు సూచనలు చేశారు. బీసీల సంక్షేమానికి రూ.20వేల కోట్లు మంజూరు చేస్తామంటూ గొప్పలు చెప్పుకుని, కనీసం 20పైసలు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో అమలు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి మోసగించిందని ప్రజలు గుర్తించారన్నారు.

బీసీ సభ ఎప్పుడు నిర్ణయించినా వెళదాం..

కరీంనగర్‌లో ఉమ్మడిజిల్లా స్థాయి బీసీగర్జన సభను 14న నిర్వహించాలని నిర్ణయించినా, వాతావరణ ప్రతికూల పరిస్థితుల కారణంగా వాయిదా వేశారని మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి తెలిపారు. తిరిగి సమావేశాన్ని ఎప్పుడు నిర్వహించినా విజయవంతం చేసేందుకు సన్నద్ధంగా ఉండాలన్నారు. నాయకులు గంట రాములు, పాలరామారావు, ఉప్పు రాజ్‌కుమార్‌, గుణపతి, సంపత్‌, మర్కు లక్ష్మణ్‌, రాంరెడ్డి, సందీప్‌రావు, దేవయ్య, శ్రీనివాస్‌రెడ్డి, రాజయ్య, మోహన్‌రావు, సతీశ్‌గౌడ్‌ పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులు

మంథని: న్యూఢిల్లీ తాల్కటోర ఇండోర్‌ స్టేడియంలో ఈ నెల 7 నుంచి 10వరకు నిర్వహించిన 19వ ఆల్‌ ఇండియా ఇండిపెండెన్స్‌ కప్‌ కరాటే ఛాంపియన్‌షిప్‌ పోటీల్లో మంథనికి చెందిన జపాన్‌ షెటోరియా షికోకై కరాటే విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు కరాటే శిక్షకులు కావేటి సమ్మయ్య తెలిపారు. అండర్‌–17 కమితే విభాగంలో ఎండీ తహసిన్‌ తైభ వెండి, కటా విభాగంలో కాంస్య, అండర్‌–14 కుమితే విభాగంలో పోగుల శివసాకేత్‌ కాంస్య, బండారి మణికంఠ కటా విభాగంలో కాంస్య, మారేడుకొండ రిషి కటా విభాగంలో కాంస్య పతకాలు సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. వీరిని కరాటే ఇండియా ఆర్గనైజేషన్‌ అధ్యక్షుడు ఢిల్లీ భరత్‌ శర్మ, తెలంగాణ స్పోర్ట్స్‌ కరాటే అధ్యక్షుడు మహేశ్‌ కుమార్‌, తెలంగాణ షికోకాయి రిప్రజెంటేటివ్‌ పాలకుర్తి పాపయ్య, తెలంగాణ కార్యనిర్వహణ అధ్యక్షుడు గుంటుపల్లి సమ్మయ్య, మల్యాల రామస్వామి అభినందించారు.

సంక్షిప్త వార్తలు

• కనీస వేతనం రూ.26వేలకు పెంచాలి

పెద్దపల్లిరూరల్‌: కార్మికుల కనీస వేతనాన్ని రూ.26వేలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే గెజిట్‌ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు డిమాండ్‌ చేశారు. కలెక్టరేట్‌ ఏవో శ్రీనివాస్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందించారు. నాయకులు రవీందర్‌, జ్యోతి, ఖాజా, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

• ఆయుష్ కేంద్రం వద్ద శ్రమదానం

ధర్మారం: మండల కేంద్రంలోని పతంజలి నిత్య యోగా సేవాసమితి సభ్యులు ఆయుష్‌ కేంద్రం వద్ద శ్రమదానం చేశారు. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం సేవాసమితి సభ్యులు జంగిలి మంజుల సుధాకర్‌ ఆధ్వర్యంలో సభ్యులు ఆయుష్‌ కేంద్రం వద్ద పిచ్చిమొక్కలను తొలగించారు.

• ఆలయాలకు జేగంటల బహూకరణ

పెద్దపల్లిరూరల్‌: పట్టణంలోని శ్రీరేణుకాఎల్లమ్మ తల్లి ఆలయానికి మంగళవారం పోగుల స్వప్న, మహేశ్‌ జేగంటలు అందజేశారు. పట్టణంలోని ముత్యాల పోచమ్మతల్లి ఆలయానికి కూడా గంటలు బహూకరించారు.

• భూభారతి దరఖాస్తుదారులు అందుబాటులో ఉండాలి

జూలపల్లి: భూభారతిలో దరఖాస్తులు సమర్పించిన రైతులు అందుబాటులో ఉండాలని ఆర్‌ఐ భవానీప్రసాద్‌ సూచించారు. మండలంలోని పెద్దాపూర్‌, వడ్కాపూర్‌ గ్రామాల్లో రైతులు చేసుకున్న దరఖాస్తులకు సంబంధించిన భూములను పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. త్వరలోనే అర్హులైన రైతుల భూముల సమస్యలు తీరుతాయని వివరించారు.

• యూరియా అందుబాటులో ఉంది

ముత్తారం: ముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఆగ్రోస్‌లో 1500 టన్నుల యూరియా అందుబాటులో ఉందని ముత్తారం మండల వ్యవసాయాధికారి జింక అనూష తెలిపారు. ముత్తారంలోని ఎరువుల దుకాణాలను మంగళవారం ఆమె పరిశీలించారు.

• మహనీయుల విగ్రహాలు శుభ్రం

యైటింక్లయిన్‌కాలనీ: హర్‌ ఘర్‌ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ యైటింక్లయిన్‌కాలనీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్వాతంత్య్ర సమరయోధుల విగ్రహాలను శుభ్రం చేశారు. కాలనీ గాంధీనగర్‌లోని మహాత్మాగాంధీ విగ్రహాన్ని శుభ్రం చేసి క్షీరాభిషేకం చేశారు. కాలనీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శశికుమార్‌, సీనియర్‌ నాయకులు మూకిరి రాజు, కుమార్‌గౌడ్‌, శ్రీనివాస్‌, లింగంనాయక్‌, జంజర్ల శ్రీనివాస్‌, పాషా, అనిల్‌కుమార్‌, కుమార్‌, సురేశ్‌, సాయిప్రణీత్‌ పాల్గొన్నారు.

• మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి

పాలకుర్తి: రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులను మల్టీపర్పస్‌ వర్కర్‌ విధానంతో తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని, వెంటనే ఆ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ సీపెల్లి రవీందర్‌ డిమాండ్‌ చేశారు. పాలకుర్తి మండల సీఐటీయూ యూనియన్‌ సమావేశం మంగళవారం బసంత్‌నగర్‌లో జరిగింది. సీఐటీయూ మండల నాయకులు కట్ల స్వామి, బూడిద రామస్వామి, ఎండీ రఫీక్‌, తిరుపతి, స్వరూప, సరసింహారాజు, అనిల్‌, నర్సయ్య, లింగయ్య పాల్గొన్నారు.

• ఆర్థికసాయం అందజేత

రామగిరి: మండలంలోని కల్వచర్లకు చెందిన బీజేపీ సీనియర్‌ నాయకుడు బత్తిని నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. కాగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హనుమంతుగౌడ్‌ నర్సయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేలు అందజేశారు. ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు ముల్మూరి శ్రీనివాస్‌, నాయకులు దొంతుల సురేశ్‌, కృష్ణగౌడ్‌, విశ్వహిందూ పరిషత్‌ నాయకులు సురేంద్రగౌడ్‌ పాల్గొన్నారు.

• న్యాయవాదుల విధుల బహిష్కరణ

సుల్తానాబాద్‌: ఆసిఫాబాద్‌ బార్‌ అసోసియేషన్‌ సభ్యులు, న్యాయవాది, చీఫ్‌ లీగల్‌ ఎయిడ్‌ డిఫెన్స్‌ కౌన్సిల్‌ పి.నరహరిపై దాడిని నిరసిస్తూ సుల్తానాబాద్‌ బార్‌ అసోసియేషన్‌ న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులు బహిష్కరించారు. బార్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు మేకల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

ఖని బార్ అసోసియేషన్..

గోదావరిఖనిటౌన్‌: ఖని బార్‌ అసోసియేషన్‌ పిలుపు మేరకు న్యాయవాదులు మంగళవారం విధులు బహిష్కరించారు. దీంతో ఖని అదనపు జిల్లా న్యాయస్థానంతో పాటు సబ్‌ కోర్టు మూడు మున్సిఫ్‌ కోర్టుల్లో విధులు నిలిచిపోయాయి.

• పుష్కరఘాట్ నిర్మాణం చేపట్టండి

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి ప్రభావిత గ్రామమైన రామగిరి మండలం ముస్త్యాల గ్రామ శివారులో గోదావరినది ఒడ్డున పుష్కరఘాట్‌ నిర్మాణం చేపట్టాలని గ్రామ మాజీ సర్పంచ్‌, కాంగ్రెస్‌ జిల్లా మహిళా వైస్‌ ప్రెసిడెంట్‌ లావణ్య మంగళవారం ఆర్జీ–1 ఏరియా జీఎం లలిత్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

• గుంతలు పూడ్చిన గ్రామస్తులు

పాలకుర్తి: మండలంలోని పుట్నూరులో ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు ప్రమాదాలకు అడ్డాగా మారాయి. గుంతలు పూడ్చాలని సోషల్‌ మీడియా ద్వారా సంబంధిత అధికారులను కోరినా స్పందించలేదు. దీంతో గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్తలు వైద్య నరేశ్‌, నార సత్తయ్య, శ్రీధర్‌, కుమార్‌, నరేందర్‌, విష్ణు, సప్తగిరి, మహేందర్‌, సంతోష్‌ గుంతలు పూడ్చివేశారు.

• బల్దియా సొసైటీ అధ్యక్షుడిని తొలగించాలి

కోల్‌సిటీ: రామగుండం మున్సిపల్‌ కార్పొరేషన్‌లో కొనసాగుతున్న కాంట్రాక్టు, అవుట్‌ సోర్సింగ్‌ అసోసియేషన్‌ సొసైటీ అధ్యక్షుడిని పదవి నుంచి తొలగించి, కార్మికులందరికీ సొసైటీ లెక్కలు చెప్పాలని సీఐటీయూ నాయకులు డిమాండ్‌ చేశారు. మున్సిపల్‌ వర్కర్స్‌ అండ్‌ ఎంప్లాయిస్‌ యూనియన్‌ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖని గాంధీచౌక్‌ చౌరస్తాలోని సీఐటీయూ కార్యాలయంలో మహాసభ నిర్వహించారు. 17న మంథనిలో జరగనున్న జిల్లా మున్సిపల్‌ మహాసభకు కార్మికులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు, జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి, కార్పొరేషన్‌ సీఐటీయూ యూనియన్‌ గౌరవ అధ్యక్షుడు వై.యాకయ్య పాల్గొన్నారు.

లారీ యజమానుల సమస్యలు పరిష్కరిస్తాం



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

గోదావరిఖని: లారీ యజమానుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌ అన్నారు. లారీ యజమానుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా నాలుగు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున డెత్‌ రిలీఫ్‌ చెక్కు అందజేశారు. డీజిల్‌ బంక్‌ పునఃప్రారంభించి మళ్లీ అందుబాటులోకి తీసుకొచ్చారు. సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డితో పాటు సంఘం నాయకులు, యజమానులు పాల్గొన్నారు. దీనికి ముందు సప్తగిరికాలనీలో పర్యటించి పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు.

బస్‌షెల్టర్ పరిసరాలు శుభ్రం



సాక్షి ఎఫెక్ట్..

జ్యోతినగర్‌: రామగుండం తహసీల్దార్‌ కార్యాలయం సమీపంలోని రాజీవ్‌ రహదారిపై ఉన్న బస్‌షెల్టర్‌ను మున్సిపల్‌ సిబ్బంది శుభ్రం చేసి బ్లీచింగ్‌ పౌడర్‌ చల్లి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. బస్‌షెల్టర్‌ వద్ద చాలారోజులుగా బురదపేరుకుపోయి ప్రయాణికులకు అసౌకర్యంగా ఉన్న విషయంపై 9న సాక్షిలో వచ్చిన కథనానికి స్పందించి పరిశుభ్రం చేశారు. అధికారులకు, సిబ్బందికి, సాక్షికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

బొగ్గు పరిశ్రమల పరిరక్షణకు నడుం బిగించాలి

గోదావరిఖని: దేశంలోని బొగ్గు పరిశ్రమల పరిరక్షణకు కార్మికులు నడుం బిగించాలని బీఎంఎస్‌ కోల్‌ సెక్టార్‌ ఇన్‌చార్జి కొత్తకాపు లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ప్రధాన చౌరస్తాలో మంగళవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. బీఎంఎస్‌ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదిర్శి వై.సారంగపాణి, పులి రాజారెడ్డి, మండ రమాకాంత్‌, మహేశ్‌, సతీశ్‌, కుమారస్వామి, రొతు రమేష్‌ పాల్గొన్నారు.

అంగారక సంకష్ట చతుర్థి పూజలు

పెద్దపల్లిరూరల్‌: పెద్దపల్లిలోని శ్రీలక్ష్మిగణపతి, సంతోషిమాత ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. అంగారక సంకష్టహర చతుర్థిని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు భార్గవశర్మ ప్రత్యేకాభిషేకాలు, హోమయజ్ఞం నిర్వహించారు. విశ్వహిందూపరిషత్‌ ఆధ్వర్యంలో హనుమాన్‌చాలీసా సామూహిక పారాయణం నిర్వహించారు.

శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో..

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్‌ 22వ డివిజన్‌ ఆర్‌ఎఫ్‌సీఎల్‌ టౌన్‌షిప్‌లోని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం అంగారక సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని గణపతి హోమం నిర్వహించారు. ఆలయ అర్చకులు కర్నె అశోక్‌ శర్మ ఉదయం గణపతి హోమం, లలిత సహస్రనామ అర్చన, అభిషేకం చేశారు.

పల్లెల్లో బీజేపీ నాయకుల తిరంగాయాత్ర



జాతీయ జెండాలతో బీజేపీ నాయకులు

పెద్దపల్లిరూరల్‌: పహల్గాం ఘటనతో భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్‌ సింధూర్‌ విజయవంతమైంది. దీంతో ప్రపంచంలోనే దేశ గౌరవం, ఔన్నత్యం ఉన్నతస్థాయికి ఎదిగిందని బీజేపీ రాష్ట్ర నాయకులు పర్వతాలు, తంగెడ రాజేశ్వర్‌రావు అన్నారు. పెద్దపల్లి మండలంలోని చీకురాయి, భోజన్నపేట, హన్మంతునిపేట, ధర్మాబాద్‌, ముత్తారం, గౌరెడ్డిపేట, రాఘవాపూర్‌లో మంగళవారం తిరంగాయాత్ర నిర్వహించారు. పార్టీ నాయకులు సంపత్‌రావు, రాజగోపాల్‌, శ్రీనివాస్‌, సబ్బుమల్లయ్య, ఈర్ల శంకర్‌, శ్రీకాంత్‌, మహేశ్‌, తిరుపతి, వీరేశం, సదానందం, సతీశ్‌, రాజేందర్‌, ఆనందరావు, సురేందర్‌, హరీశ్‌, లింగయ్య అంజి పాల్గొన్నారు.



యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 ఏరియా సింగరేణి ఆధ్వర్యంలో యైటింక్లయిన్‌కాలనీ అబ్దుల్‌కలాం స్టేడియంలో వాకింగ్‌ ట్రాక్‌ సమీపంలో ఆడుకోవడానికి ఏర్పాటు చేసిన బాస్కెట్‌బాల్‌ గ్రౌండ్‌ లో చిన్నిపాటి వర్షానికే నీరు నిలుస్తోందని క్రీడాకారులు వాపోతున్నారు. సింగరేణి యజమాన్యం స్పందించి వెంటనే బాస్కెట్‌బాల్‌ గ్రాండ్‌ను పునర్‌ నిర్మించాలని కోరుతున్నారు. గ్రౌండ్‌ చుట్టూ పేరుకు పోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలని వాకర్స్‌తో పాటు కాలనీవాసులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్‌ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

నాణ్యతతోనే సంస్థకు ఉజ్వల భవిష్యత్



మాట్లాడుతున్న ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్

గోదావరిఖని: నాణ్యమైన బొగ్గును వినియోగదారులకు అందించినప్పుడే సంస్థకు ఉజ్వల భవిష్యత్‌ ఉంటుందని ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్‌ సూచించారు. ఏరియాలోని జీడీకే–1, 3వ గనిపై మంగళవారం మల్టీడిపార్ట్‌మెంట్‌ కమిటీ పర్యటించి కార్మికులకు సంస్థ స్థితిగతులపై వివరించారు. ఈ సందర్భంగా గనుల్లో ప్రమాదాల నివారణకు రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. అధికారులు ఎల్‌.రమేశ్‌, పి.రమేశ్‌, బ్రహ్మాజీ, రవీందర్‌రెడ్డి, రాజన్న, శ్రీనివాస్‌, నిహాల్‌ పాల్గొన్నారు.

ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాలి

రక్షణతో కూడిన లక్ష్యాలకు సాధనకు కృషి చేస్తూనే ఉత్పత్తి వ్యయం తగ్గించుకోవాలని ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. ఏరియాలోని వకీల్‌పల్లిలో మంగళవారం జరిగిన మల్టీడిపార్ట్‌మెంట్‌ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సంస్థ లాభాల బాటలో ముందుకు సాగాలంటే ఉద్యోగులందరూ నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయాలని సూచించారు. అధికారులు ఎస్‌.సంతోష్‌కుమార్‌, సుజన్‌మెహ్రా, పి.అరవిందరావు, వెంకటరామచంద్ర పాల్గొన్నారు.

పదోన్నతి కల్పించాలి



నిరసన తెలుపుతున్న ఆర్జీ-1 అధికారులు

గోదావరిఖని: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఆర్జీ–1 అధికారులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అధికారులకు పీఆర్‌పీ చెల్లించాలని, పదోన్నతి కల్పించాలని కోరారు. ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్‌, క్వాలిటీ జీఎం భైద్యా, సేఫ్టీ జీఎం మధుసూదన్‌, సీఎంఓఏఐ నాయకులు చిలుక శ్రీనివాస్‌, పొనగోటి శ్రీనివాస్‌, మల్లేషం పాల్గొన్నారు.

ఆర్జీ–2 ఏరియాలో..

సీఎంఓఏఐ ఆధ్వర్యంలో ఆర్జీ–2 ఏరియాలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. పీఆర్‌పీ చెల్లించాలని, ఐఐటీ, ఐఐఎం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ చెల్లించాలని కోరారు. అధికారులు రాముడు, సంజీవరెడ్డి, నరేశ్‌, జనార్దన్‌, సుగుణాకర్‌, రామకృష్ణ పాల్గొన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

రామగిరి: పని గంటలు పెంచుతూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ఏపీఏ జీఎం కొలిపాక నాగేశ్వరరావు ఆదేశించారు. ఏపీఏ గని ఆవరణలో మల్టీడిపార్ట్‌మెంట్‌ సమావేశాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ, అంకిత భావంతో పని చేయాలని సూచించారు. నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి రూపొందించిన ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పవర్‌ పాయింట్‌ ప్రజెంటేషన్‌ ద్వారా అవగాహన కల్పించారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, ఏరియా ఇంజనీర్‌ కె.యాదయ్య, ఎస్‌వోటూ జీఎం బండి సత్యనారాయణ, ప్రాజెక్ట్‌ ఆఫీసర్‌ కె.జనార్దన్‌, ఫైనాన్స్‌ డీజీఎం సురేఖ, పర్సనల్‌ మేనేజర్‌ బి.సుదర్శనం, ఎస్‌వోఎం సునీల్‌ కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగిస్తే చట్టపరమైన చర్యలు

జ్యోతినగర్‌: నిషేధిత ప్లాస్టిక్‌ సంచులు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కార్పొరేషన్‌ శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ నాగభూషణం అన్నారు. ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్‌లోని పలు దుకాణాల్లో మంగళవారం సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. ఒక బేకరీ దుకాణంతో పాటు చికెన్‌ సెంటర్లలో ప్లాస్టిక్‌ కవర్లు స్వాధీనం చేసుకుని రూ.వెయ్యి చొప్పున జరిమానా విధించారు. జూనియర్‌ అసిస్టెంట్‌ శంకర్‌ స్వామి, వార్డు అధికారులు శ్యామ్‌, అభినవ్‌, ఎన్విరాన్‌ మెంటల్‌ ఇంజనీర్‌ మధుకర్‌, ఎంఐఎస్‌ ఆపరేటర్‌ శ్రీకాంత్‌, శానిటరీ జవాన్‌ సూర్య ఉన్నారు.

జంగాలపల్లెలో కార్పొరేషన్ అధికారుల పర్యటన

జ్యోతినగర్‌: రామగుండం కార్పొరేషన్‌ 5వ డివిజన్‌, నూతనంగా 2వ డివిజన్‌ జంగాలపల్లి లో రోడ్డు నిర్మాణం కోసం మున్సిపల్‌ అధికారులు మంగళవారం పర్యటించారు. కార్పొరేషన్‌ ఎస్‌ఈ శివానంద్‌, ఏఈ చంద్రమౌళి సిబ్బందితో గ్రామంలోని ప్రధాన రోడ్డు నిర్మాణానికి సంబంధించిన కొలతలు నమోదు చేశారు. ఈ సందర్భంగా 5వ డివిజన్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు ఈదునూరి రవి మాట్లాడారు. గ్రామంలో గతంలో చిన్నగా ఉన్న రోడ్లను వెడల్పు చేస్తే ప్రజలకు నష్టం కలుగుతుందన్న విషయాన్ని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌ సింగ్‌కు వివరించారు. దీంతో ఎమ్మెల్యే ఇళ్లకు నష్టం జరగకుండా చూడాలన్న ఆదేశాల మేరకు అధికారులు పర్యటించడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించండి

రామగిరి: సింగరేణి నిర్వాసిత గ్రామమైన లద్నాపూర్‌కు సంబంధించిన భూనిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్‌ పరిహారం త్వరగా వచ్చేలా చూడాలని బర్ల శ్రీనివాస్‌ మంగళవారం మంథని ఆర్డీవో సురేశ్‌కు వినతిపత్రం అందజేశారు. 283 మందికి సంబంధించిన పరిహారం విషయంలో ఆలస్యం అవుతోందని, వెంటనే చెల్లించేలా చూడాలని కోరారు.

14న ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాలకు వేలం

సుల్తానాబాద్‌: మండల కేంద్రంలోని మినీ కలెక్టరేట్‌ వెనుక ఉన్న ఎక్సైజ్‌ కార్యాలయంలో పట్టుబడిన వాహనాలను 14న వేలం వేస్తున్నట్లు ఎక్సైస్‌ సీఐ గురునాథ్‌ తెలిపారు. సుల్తానాబాద్‌ ఎక్సైజ్‌ స్టేషన్‌లోని వివిధ కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలు, ఆటోలను 14న ఉదయం 10 గంటలకు సుల్తానాబాద్‌ ఎక్సైజ్‌ స్టేషన్‌లో జిల్లా మద్యనిషేధ ఎక్సైజ్‌ అధికారి సమక్షంలో వేలం నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.